RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 30 | మంగళవారం 26 మే 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00




# 'ద్రవ్యోల్బణ సూత్రధారి' నరేంద్రమోదీ



ప్రజల జేబులను నిశ్శబ్దంగా ఖాళీ చేస్తున్నారు

ఈ ధరల పెంపు ఇక్కడితో ఆగదు

పెరుగుతున్న ద్రవ్యోల్బణంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు

ఇంధన ధరల పెంపు.. ప్రధానిపై రాహుల్ గాంధీ ధ్వజం

వార్త 2లో

పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడంపై ప్రధాన మంత్రి నరేంద్రమోదీపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ ధరలను విడతల వారీగా పెంచుతూ ప్రజలపై పెనుభారం మోపుతున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆయన ఓ పోస్టు పెట్టారు. ప్రధాని మోదీని ఉద్దేశించి 'ద్రవ్యోల్బణ సూత్రధారి' అంటూ విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరలను నెమ్మదిగా పెంచుతూ ప్రజల జేబులను నిశ్శబ్దంగా ఖాళీ చేస్తున్నారని ఆరోపించారు.



## కేంద్రం సహకరించకున్నా

# ధాన్యం కొనుగోలు చేస్తున్నాం

ఈ ఏడాది మొక్కజొన్న దిగుబడి బాగా వచ్చింద

ముఖ్యమంత్రికి సీపీఐ నాయకులు ధన్యవాదాలు

సీఎం రేవంత్‌రెడ్డి

కేంద్రప్రభుత్వం సహకరించకపోయినా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఏడాది మొక్కజొన్న దిగుబడి బాగా వచ్చిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో సీపీఐ బృందం ఈరోజు (సోమవారం) సచివాలయంలో సమావేశం అయ్యారు.

వార్త 2లో



## హైదరాబాద్ మెట్రోకు భారీ ఆర్థిక రుణం.. ఐఆర్ఎఫ్‌సీతో కీలక ఒప్పందం

హైదరాబాద్ మెట్రో రైలుకు భారీ ఆర్థిక ప్రయోజనం చేకూరింది. ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్‌తో (ఐఆర్ఎఫ్‌సీ) హైదరాబాద్ మెట్రో కీలక రీఫైనాన్సింగ్ ఒప్పందం కుదుర్చుకుంది. రూ. 13,600 కోట్ల రుణ సదుపాయానికి సంబంధించిన ఈ ఒప్పందంపై ఈరోజు (సోమవారం) ఢిల్లీలో సంతకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఐఆర్ఎఫ్‌సీ సీఎండీ మనోజ్ కుమార్ దూబే, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు సమక్షంలో ఈ ఒప్పంద ప్రక్రియ పూర్తయింది. హైదరాబాద్ మెట్రోకు దీర్ఘకాలిక ఆర్థిక బలం చేకూర్చే కీలక అడుగుగా ఈ ఒప్పందాన్ని అధికారులు అభివర్ణించారు.

2

## బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే

# ప్రతిఇంటికి తాగునీరు అందిస్తాం: కేటీఆర్



2

కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ )పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైదరాబాద్ సిటీలో 24 గంటల తాగునీటిని సరఫరా చేస్తామని అన్నారు. 24 గంటల కరెంట్ ఇచ్చిన తీరుగానే ప్రతి ఇంటికి మంచి నీరు అందిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణకు 24 గంటల కరెంట్ ఇచ్చింది కేసీఆరే అని.. హైదరాబాద్‌లో 24 గంటల తాగునీరు ఇచ్చేది కూడా కేసీఆరే అని వెల్లడించారు.

## కేంద్ర ప్రభుత్వ దుర్మార్గమైన విధానాలతో

# రైతాంగం కష్టాల్లో ఉన్నారు: మంత్రి తుమ్మల



2

దేశంలో అన్నిరకాల పంటలను తమ ప్రభుత్వం మాత్రమే కొనుగోలు చేస్తోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు (వీఱఅఱర్‌వతీ ంష్ట్రబఎఝ్రీఖ చీఖ్రవంఝుతీఖ =ఖశీ) వ్యాఖ్యానించారు. వరిధాన్యం కొనుగోళ్లు ఆలస్యం కావడానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమేనని ధ్వజమెత్తారు. ఇప్పుడు సిగ్గులేకుండా బీజేపీ నేతలు బస్సుయాత్రలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో కనీసం గన్నీ బ్యాగులు తీసుకురాలేని పరిస్థితి ఉందని అన్నారు. కేంద్రప్రభుత్వ దుర్మార్గమైన విధానాల కారణంగానే రైతాంగం కష్టాల్లో ఉన్నారని తెలిపారు.

## భూదాన్ భూముల వ్యవహారం.. ఈడి విచారణకు ఐపిఎస్ అధికారి

2



## హైకోర్టు న్యాయవాది హత్య కేసు.. వెలుగులోకి సంచలన విషయాలు..

2



# రైతు వ్యతిరేక విధానాలతో బీజేపీ ప్రజలను మోసం చేస్తోంది - మంత్రి పొన్నం ప్రభాకర్

పెట్రోల్, డీజిల్ ధరలతో ప్రజల నడ్డి విరుస్తూ... రైతులకు భరోసా అంటూ బీజేపీ మోసపూరిత యాత్రలు చేస్తోంది

ప్రతి గింజ కేంద్రం కొనాలి... పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో సామాన్య ప్రజల నడ్డి విరుస్తూ, ప్రజల అసలు సమస్యల నుండి దృష్టి మళ్లించేందుకు "రైతు ఘోస -- బీజేపీ భరోసా" పేరుతో బస్సు యాత్రలు చేపట్టడం పూర్తిగా రాజకీయ డ్రామా. నిజంగా తెలంగాణ



రైతులపై ప్రేమ ఉంటే ముందుగా పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.రోజురోజుకు పెరుగుతున్న ఇంధన ధరల ప్రభావంతో రైతులపై సాగు వ్యయం భారీగా పెరిగింది. ట్రాక్టర్లు, మోటార్లు, రవాణా ఖర్చులు అన్నీ పెరిగి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కానీ రైతు సంక్షేమం గురించి మాట్లాడుతున్న బీజేపీ నేతలు ఈ అంశంపై ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు.తెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడంలో కూడా కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. కొనుగోలు చేసిన ధాన్యంలో బాయిల్డ్ రైస్ సాంక్షన్ చేయడంలో, లేవీ రైస్‌కు అనుమతులు ఇవ్వడంలో కేంద్రం సహకరించడం లేదు. తెలంగాణ ప్రభుత్వం మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పదేపదే కోరినా కేంద్రం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోంది.కేంద్ర ప్రభుత్వం కేవలం 53.73 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు మాత్రమే అనుమతి ఇచ్చింది. కానీ తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలగకుండా 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ముందుకు సాగుతోంది. అదనంగా పండిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినా కేంద్రం అనుమతి ఇవ్వలేదు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 8,575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. కొనుగోలు కేంద్రాల్లో వేచి ఉన్న 8 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వేగంగా యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేస్తున్నాం. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 21 కోట్ల గోనె సంచులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచాం. ఇప్పటివరకు తెలంగాణ ప్రభుత్వం 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో ?8,749 కోట్ల కనీస మద్దతు ధర చెల్లించింది.ఎన్నికల సమయంలో రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, 60 సంవత్సరాలు దాటిన రైతులకు నెలవారీ పింఛన్లు ఇస్తామని బీజేపీ ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదు. వ్యవసాయ చట్టాల పేరుతో దేశవ్యాప్తంగా రైతులను ఇబ్బందులకు గురిచేసి, 700 మందికి పైగా రైతుల ప్రాణాలు పోయే పరిస్థితి తీసుకొచ్చిన బీజేపీ ఇప్పుడు రైతులకు భరోసా ఇస్తామని చెప్పడం నమ్మశక్యం కాదు.బడా పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం, రైతులకు మాత్రం నయా పైస రుణమాఫీ చేయకపోవడం రైతు వ్యతిరేక విధానాలకు నిదర్శనం. మొక్కజొన్న రైతులను అవమానపరుస్తూ క్వింటాకు కేవలం ?10 మాత్రమే మీద్రా పెంచడం సిగ్గుచేటు. దీనిపై కేంద్ర ప్రభుత్వం రైతులకు క్షమాపణ చెప్పాలి.రైతన్నలు బీజేపీ నేతల పట్ల అప్రమత్తంగా ఉండాలి. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతులపై లాఠీచార్జీలు చేయించిన ఘటనలు దేశం చూసింది. రైతుల బాధలను పట్టించుకోని బీజేపీ నేతలు ఇప్పుడు రైతు ప్రేమ గురించి మాట్లాడటం కపట నాటకం. ప్రతి గింజను కేంద్ర ప్రభుత్వమే కొనుగోలు చేసేలా రైతులు బీజేపీ నాయకులను ఎక్కడికక్కడ నిలదీయాలి.తెలంగాణ రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి. తెలంగాణలో పండిన మొత్తం ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలి.



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని రామాజీపేట గ్రామంలో ఉన్న పత్తి విత్తనాల కంపెనీని వద్ద గోదాం గా మార్చడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారి ఆ గోదామును ఆర్డీవో కృష్ణ రెడ్డి, సంబంధిత అధికారులు, స్థానిక నాయకుల తో కలసి సందర్శించారు..రైతులు ధాన్యం నిల్వ చేసేందుకు రైతులకు ఇబ్బందులు పడకుండా ఉండాలని భావించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అధికారులతో ప్రత్యేకంగా చర్చించి ఈ గోదాం ఏర్పాటుకు కృషి చేశారు. దీంతో రామాజీపేటతో పాటు పరిసర గ్రామాల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనే నమ్మకంతో ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందన్నారు. ఇప్పటికే ఆలేరు నియోజకవర్గంలో సుమారు 85 శాతం వడ్ల కొనుగోళ్లు పూర్తయ్యాయని తెలిపారు.ఈ గోదాం ఏర్పాటు వల్ల రైతులకు రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు ధాన్యాన్ని సమయానికి విక్రయించే అవకాశం లభిస్తుందన్నారూ. రైతుల కష్టాలను గుర్తించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారికి రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





శ్రీ గౌరవనీయులు, ప్రియతమ నాయకులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ దళిత విభాగం అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు శ్రీ కవంపల్లి సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో, వారి సమర్థ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర దళిత కాంగ్రెస్ బృందం దేశ రాజధాని ఢిల్లీకి ప్రయాణమైంది.

ఆల్ ఇండియా కాంగ్రెస్ దళిత విభాగం జాతీయ చైర్మన్ శ్రీ రాజేంద్రపాల్ గౌతమ్ గారి నేతృత్వంలో ఢిల్లీలో నిర్వహించబడనున్న ఆల్ ఇండియా దళిత విభాగ సమావేశానికి తెలంగాణ రాష్ట్రం నుండి శ్రీ కవంపల్లి సత్యనారాయణ గారి నాయకత్వంలో ప్రత్యేక ప్రతినిధి బృందం హాజరుకానుంది.

ఈ మహాసభకు ముఖ్య అతిథిగా భారత దేశ గౌరవ ప్రధాన ప్రతిపక్ష నాయకులు, భావి భారత దేశ ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ గారు విచ్చేయనుండటం కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. దేశవ్యాప్తంగా దళితుల హక్కులు, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ మరియు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల బలోపేతంపై ఈ సమావేశంలో కీలక చర్చలు జరగనున్నాయి.

తెలంగాణ రాష్ట్రం నుండి దళిత విభాగం జిల్లా అధ్యక్షులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భారీ ఎత్తున ఢిల్లీకి బయలుదేరి వెళ్లడం జరిగింది. శ్రీ కవంపల్లి సత్యనారాయణ గారి నాయకత్వంలో తెలంగాణ దళిత విభాగం జాతీయ స్థాయిలో తన సత్తాను చాటుకుంటూ ముందుకు సాగుతోంది.

ఇట్లు
హెచ్ఆర్ మోహన్
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి
దళిత విభాగం

# పెళ్లిరోజును పురస్కరించుకుని అన్నవరం శ్రీ వీర సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్న బీర్ల అయిలయ్య- అనిత దంపతులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కాకినాడ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు - శ్రీమతి బీర్ల అనిత గారు తమ 25వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు









నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నవరం దేవస్థానంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు.అలాగే తమ 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యక్షంగా, ఫోన్ ద్వారా, సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ శ్రీ బీర్ల అయిలయ్య -- అనిత దంపతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో ప్రజాసేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతామని తెలిపారు





తెలంగాణ సమాచార సాంకేతిక (ఐ.టి), పరిశ్రమలు, వాణిజ్యం మరియు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారిని కలిసి వివిధ బీసీ డిమాండ్లపై నివేదిక సమర్పించడం జరిగింది.
గుజ్జ సత్యం
జాతీయ ఉపాధ్యక్షులు
జాతీయ బీసీ సంక్షేమ సంఘం.



నిస్వార్థ ప్రజాసేవకులు, నిరాడంబరులు, తెలంగాణ టీపీసీసీ అధ్యక్షులు మరియు శాసన మండలి సభ్యులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్న గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మరిన్ని ఆనందకరమైన జన్మదిన వేడుకలు జరుపుకోవాలి అని మనసారా కోరుకుంటూ.. అనుక్షణం ప్రజలకు ఇలాగే సేవలందించాలని ఆకాంక్షిస్తున్నాను

మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్..



RNI.No. TELTEL/2010/32434
అన్వేష నేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# అందరికీ సమ్మతంగా సాగాలి 'సర్'!



దేశవ్యాప్తంగా పలు వివాదాలతో సంచలనం రేపుతున్న ఓటర్ల జాబితా ప్రక్షాళన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) సెగ ఇక తెలుగు రాష్ట్రాలకు తాకనుంది. వేసవి కాలం ముగిసి తొలకరి రుతుపవనాలు ప్రవేశించే జూన్ నెలలో తెలంగాణలో 'సర్' వేడి మొదలుకానుంది. ఇప్పటికే దేశంలో రెండు దశల్లో ముగిసిన ఓటర్ల జాబితా ప్రక్షాళన తుది మూడో దశలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా మొత్తం 16 రాష్ట్రాల్లో, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో చేపట్టనున్నారు. మొదటి రెండు దశల్లో పశ్చిమబెంగాల్, అస్సాం, బీహార్, తమిళనాడు, కేరళ, రాష్ట్రాల్లో అక్కడి అసెంబ్లీ ఎన్నికల ముందు 'సర్' ప్రక్రియ నిర్వహించడంతో ఎన్నికల్లో కీలకాంశంగా మారింది. ఇప్పుడు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు చాలా కాలం ఉన్నా రాష్ట్రంలో 'సర్' రాజకీయ వేడి పుట్టించింది. స్వయం ప్రతిపత్తి సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎలాంటి విమర్శలు ఎదుర్కోకుండా నిష్పక్షపాతంగా తెలంగాణలో 'సర్'ను విజయవంతంగా పూర్తిచేయాలని రాష్ట్ర ఓటర్లు కోరుకుంటున్నారు. కాలానుగుణంగా దేశంలో ఓటర్ల జాబితాను ప్రక్షాళించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. దేశంలో ఇంతకుముందు 195152, 1960, 1980, 1993, 1995, 2002 2004 సంవత్సరాల్లో దేశంలో 'సర్' ప్రక్రియ నిర్వహించారు. 199395లో ఎన్నికల గుర్తింపు కార్డు జారీచేసే సమయంలో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాను సవరించారు. 2025 26లో భాగంగా తొలుత బీహార్‌లో, అనంతరం 12 రాష్ట్రాల్లో 'సర్' నిర్వహించి, ఇప్పుడు చివరగా 16 రాష్ట్రాల్లో, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 'సర్' చేపట్టేందుకు సిద్ధమైంది. ఓటర్ల జాబితాలో డూప్లికేట్, చనిపోయిన వారు, చిరునామా మారిన వారు, రెండు చోట్ల ఓట్లు ఉన్నావారు, అర్హత లేని వారి పేర్లను తొలగించి ప్రక్షాళన చేయడమే 'సర్' లక్ష్యమని ఎన్నికల సంఘం పదేపదే చెబుతున్నా దీనిపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఎ కూటమియేతర పార్టీలు మాత్రం 'సర్' ప్రక్రియను 'ఎంపిక చేసిన ప్రక్షాళన'గా విమర్శిస్తున్నాయి. దీనిపై పలు రాజకీయ పార్టీలు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నాయి. 'సర్' ప్రక్రియ ఏ ఒక్క పార్టీకి అనుకూలంగా నిర్వహించడం లేదని నిరూపించుకోవాల్సిన బాధ్యత భారత ఎన్నికల సంఘంపైన ఉంది. ఓటర్ల జాబితా ప్రక్షాళన పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని ఎన్నికల సంఘం చెబుతున్నా తెలంగాణలో రాజకీయ పార్టీలు సందేహాలు వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘం అధికారులను కలిసి తమ సందేహాలు, సూచనలు తెలియజేస్తున్నారు. పార్టీలు తమ నేతలను, కార్యకర్తలను 'సర్'పై జాగృతం చేశాయి. తెలంగాణలో ప్రారంభం కానున్న 'సర్'పై అనుమానాలకు కారణం ఇప్పటికే ఇతర రాష్ట్రాల్లో జరిగిన పరిణామాలే. మొదటి రెండు దశల్లో మొత్తం 12 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో చేపట్టిన మొదటి రెండు దశ 'సర్' ప్రక్రియలో దాదాపు 7.2 కోట్ల ఓట్లు తొలగించబడ్డాయి. అదే సమయంలో సుమారు 2 కోట్ల మంది ఓటర్లను చేర్చారు. రాష్ట్రాలవారీగా పరిశీలిస్తే బీహార్‌లో 65 లక్షలు (8.3%), ఉత్తరప్రదేశ్‌లో 2.5 కోట్లు (13%), తమిళనాడులో 97.3 లక్షలు (14%), పశ్చిమబెంగాల్‌లో 90 లక్షలు (11%), గుజరాత్‌లో 70 లక్షలు (14.5%), మధ్యప్రదేశ్‌లో 34.25 లక్షలు (6%), రాజస్తాన్‌లో 31 లక్షలు (5.7 చ), చత్తీస్‌గఢ్ లో 25 లక్షలు (11%) ఓట్లు 'సర్'లో తొలగించారు. మరోవైపు గోవా, లక్షద్వీప్, అండమాన్ నికోబార్‌లో పూర్తి గణాంకాలు వెల్లడి కాలేదు. ఉత్తరప్రదేశ్, తమిళనాడు, గుజరాత్, అసోంలో వివాదాలు రేగాయి. బీహార్‌లో మొదట కోటి వరకు ఓట్లు తొలగిస్తారనే ప్రచారం జరిగినా రాజకీయ దుమారం, న్యాయస్థానాల జోక్యంతో చివరికి 65 లక్షల ఓట్లు రద్దు అయ్యాయి. ఇటీవల జరిగిన పశ్చిమ బెంగాల్‌లో 'సర్' దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఉన్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు పారదర్శకత కోసం న్యాయమూర్తులను పరిశీలకులుగా నియమించి ప్రజాస్వామ్యంపై భరోసా కలిగించింది. పలు సందర్భాల్లో ఎన్నికల సంఘానికి, రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు, సలహాలు ఇచ్చింది. పశ్చిమబెంగాల్‌లో బిఎల్‌ఒలపై ఒత్తిడి పెరిగి దురదృష్టవశాత్తు కొంత మంది మరణించిన ఘటనలు కూడా జరిగాయి. అసెంబ్లీ ఎన్నికల ముగిసిన తర్వాత కూడా ఇంకా పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల తొలగింపు కేసులు న్యాయస్థానాల్లో ఉన్నాయి. తమిళనాడులో నాడు అధికారంలో ఉన్న డిఎంకె 97 లక్షల ఓట్ల తొలగింపుపై ఎన్నికల సంఘాన్ని తప్పుపట్టింది. యువత డిజిటల్ ఉద్యమ సునామీ గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఒక సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని ఓట్లు తొలగించారనే ఆరోపణలున్నాయి. అసోంలో అక్రమ బంగ్లాదేశ్ వలసదారుల అంశంతో 'సర్' సున్నితంగా మార్చింది. పలు రాష్ట్రాల్లో 'సర్' వివాదాస్పదమైన నేపథ్యం లో తెలంగాణలో కూడా ఎలా జరుగుతుందో అదే ఆందోళన కలగడం సహజమే. తెలంగాణలో 'సర్' నిర్వహణలో భాగంగా 2026 జూన్ 25 నుంచి జూలై 24 వరకు బిఎల్‌ఒలు రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను ధ్రువీకరించనున్నారు. జులై 31న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసి, ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. తుది జాబితా అక్టోబర్ 1 లేదా అక్టోబర్ 10న విడుదల చేసే అవకాశముంది. రాష్ట్రంలో ఇప్పటికే ర్యాండమ్ మ్యాపింగ్ చేపట్టారు. 2002 ఓటర్ల జాబితాతో సరిపోలుస్తూ మ్యాపింగ్ నిర్వహిస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుతం 3.32 కోట్ల మంది ఓటర్లుండగా ఇప్పటివరకు జరిగిన మ్యాపింగ్ ఆధారంగా 50 లక్షలకుపైగా ఓటర్లు తగ్గవచ్చనే అంచనాలున్నాయి. ఎన్నికల సంఘం రూపొందించిన 'డెమోగ్రఫీ సిమిలర్ ఎంట్రీస్' సాఫ్ట్‌వేర్‌తో బోగస్, డూప్లికేట్, రెండు చోట్ల ఉండే ఓట్లు తొలగించే వీలుంది.

# ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌లు నిషేధం

**దుబాయ్:**

యుఎఇ జాతీయ విమానయాన సంస్థ ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌ల వాడకాన్ని నిషేధించింది. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుండి అమల్లోకి వచ్చింది. కొత్త నిబంధన ప్రకారం, ప్రయాణీకులు తమ క్యాబిన్ బ్యాగేజీలో 100 వాట్-అవర్స్ కంటే తక్కువ సామర్థ్యం గల పవర్ బ్యాంక్‌ను తీసుకెళ్లవచ్చు. కానీ పవర్ బ్యాంక్‌ను విమానం అంతటా ఉపయోగించకూడదు. స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఛార్జ్ చేయడానికి లేదా విమానం సీటులోని విద్యుత్ సరఫరాను ఉపయోగించి పవర్ బ్యాంక్‌లను రీఛార్జ్ చేయడానికి పవర్ బ్యాంక్‌లను ఉపయోగించలేరు. ప్రమాదాలను తగ్గించడానికి, భద్రతను దృష్టిలో ఉంచుకోవడానికి ఈ చర్య తీసుకున్నట్లు ఎమిరేట్స్ అధికారులు తెలిపారు. అన్ని ఎమిరేట్స్ విమానాల్లో సీటులో ఛార్జింగ్ సౌకర్యాలు ఉన్నాయి. అయితే, ప్రయా




ణీకులు తమ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు %-% ముఖ్యంగా సుదూర విమానాల్లో %-% తమ పరికరాలను పూర్తిగా ఛార్జ్ చేయాలని ఎమిరేట్స్ తెలిపింది. ప్రయాణీకుల చేతుల్లో ఉన్న అన్ని పవర్ బ్యాంక్‌లు సామర్థ్యం, రేటింగ్ సమాచారాన్ని కలిగి ఉండాలి. పవర్ బ్యాంక్‌లను విమానం యొక్క ఓవర్‌హెడ్ స్టోవేజ్ బిన్‌లో ఉంచకూడదని ఎమిరేట్స్ ఆంక్షలు జారీ చేసింది. వాటిని సీటు జేబులో లేదా వాటి ముందు సీటు కింద ఉన్న బ్యాగ్‌లో ఉంచాలి. చెక్డ్ లగేజీలో పవర్ బ్యాంకులు అనుమతించబడవు. పవర్ బ్యాంకులలో ఉపయోగించే లిథియం బ్యాటరీల వల్ల కలిగే ప్రమాదాలను నివారించడానికి ఈ చర్య తీసుకోబడిందని వారు పేర్కొన్నారు.

## యుద్ధ విమానాల తయారీ పోటీలో అదానీ, టాటా..

న్యూఢిల్లీ : ఐదో తరానికి చెందిన యుద్ధ విమానాలను తయారు చేసేందుకు ఏడు భారతీయ కంపెనీలు రక్షణ మంత్రిత్వ శాఖకు బిడ్లు సమర్పించాయి. అమెరికా, రష్యా, చైనా దేశాలు ఈ తరహా యుద్ధ విమానాలను దేశీయంగానే తయారు చేసుకుంటున్నాయి. వాటి సరసన చేరాలని నిర్ణయించుకున్న రక్షణ శాఖ దేశీయ కంపెనీల నుంచి బిడ్లను ఆహ్వానించింది. అత్యాధునిక మధ్య శ్రేణి యుద్ధ విమానాల (ఎఎంసిఎ) తయారీకి ప్రముఖ సంస్థలైన ఎల్ అండ్ టి, హాల్, అదానీ డిఫెన్స్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, కల్యాణ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ ముందుకు వచ్చాయి. 2030వ దశకం మధ్య నాటికి ఈ విమానాలు రక్షణ శాఖకు అందుతాయి.

# తొలి ట్రిలియనీర్ దిశగా కుబేర ఎలాన్‌మస్క్ రికార్డు ..!

**ఇంటర్నెట్ :**

ఎలాన్‌మస్క్ రికార్డు సృష్టించారు. ఫోర్బ్స్ ప్రకారం %౦% ఎలాన్ మస్క్ చరిత్రలో తొలి వ్యక్తిగా 500 బిలియన్ డాలర్లకుపైగా సంపత్తి కలిగిన వ్యక్తిగా నిలిచారు. ఇది ప్రధానంగా టెస్లా షేర్ల విలువ పెరగడం, ఆయన ఇతర కంపెనీలు.. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, రాకెట్ కంపెనీ స్పేస్‌ఎక్స్.. విలువ పెరగడం వల్ల సాధ్యమైంది. బుధవారం మధ్యాహ్నం ఫోర్బ్స్ బిలియనేర్స్ జాబితాలో మస్క్ సంపత్తి 500.1 బిలియన్ డాలర్లుగా నమోదైంది. టెస్లా షేర్లు బుధవారం సుమారు 4 శాతం పెరిగి, మస్క్ సంపత్తిలో మరో 7 బిలియన్ డాలర్లు చేరువయ్యాయి. ఈ ఏడాదిలో టెస్లా షేర్లు 14 శాతం పైగా పెరిగాయి. సెప్టెంబర్ 15 నాటికి మస్క్ టెస్లాలో 12.4 శాతం వాటా కలిగి ఉన్నారు.

## టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక

వాహన అమ్మకాలు తగ్గడం, లాభాల ఒత్తిళ్లు వంటి సమస్యలతో టెస్లా షేర్లు "ప్రధాన ఏడు టెక్ కంపెనీలు" టెక్ స్టాక్‌లలో తక్కువ పెరుగుదల చూపాయి. ఇటీవల మస్క్ సుమారు 1 బిలియన్ డాలర్లు విలువైన టెస్లా షేర్లు కొని, కంపెనీ భవిష్యత్తుపై విశ్వాసం చూపించారు. గత నెలలో టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక ప్రతిపాదించింది, అలాగే ఆయనకు ఎక్కువ వాటా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, స్పేస్‌ఎక్స్ కంపెనీల విలువ కూడా ఈ ఏడాదిలో పెరిగాయి. జూలైలో ఎక్స్ ఎఐ విలువ సుమారు 75 బిలియన్ డాలర్లుగా ఉంది. సిఎన్‌బిసి ప్రకారం %౦% ఎక్స్ ఎఐ 200 బిలియన్ విలువను సాధించడానికి ప్రయత్నిస్తోంది. కానీ మస్క్ ఆ సమయంలో ఇలాంటి ప్లాన్ లేదని చెప్పారు.రానున్న రోజుల్లో మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు టెస్లా ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. రానున్న రోజుల్లో రోబోట్యాక్సీ, ఎఐ మార్కెట్ విస్తరణ వంటి లక్ష్యాలను పెట్టింది. ఈ పనితీరు లక్ష్యాలను ఎలాన్‌మస్క్ సాధిస్తే ప్రతిపాదిత ప్రోత్సాహక ప్యాకేజీ కింద ఆయనకు భారీగా షేర్లు సమకూరనున్నాయి. దాదాపు 900 బిలియన్ డాలర్లు సమకూరనున్నట్లు అంచనా. దాంతో ఆయన సంపద విలువ ట్రిలియన్ డాలర్లు దాటిపోవచ్చని అంచనా. అయితే ప్రస్తుతం ఆయన కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నారు. చైనాలోని బీవైడీ తదితర కంపెనీల నుంచి పోటీ కూడా పెరిగింది. జర్మనీలో కూడా అమ్మకాలు పడిపోయాయి. ఈయూ దేశాల్లోను ఇదే పరిస్థితి. భారీ విస్తరణ అంచనాలను వెల్లడించింది.

## రెండవ అతి సంపన్నుడిగా లారీ ఎల్లిసన్

స్పేస్‌ఎక్స్ సుమారు 400 బిలియన్ డాలర్ల విలువతో ఇన్సైడర్ షేర్లు విక్రయించి నిధులు సమీకరించడానికి ప్రయత్నిస్తోందని జూలైలో బ్లూమ్బెర్గ్ తెలిపింది. ఈ కంపెనీల విలువ పెరగడం వల్ల మస్క్ సంపత్తి ఇప్పటివరకు రానంత ఎక్కువ స్థాయికి చేరింది. ఒరాకిల్ స్థాపకుడు లారీ ఎల్లిసన్ రెండవ అతి సంపన్నుడిగా, సుమారు 350.7 బిలియన్ డాలర్లు సంపత్తి కలిగి ఉన్నారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేష నేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# గూగుల్‌లో 100 మంది ఉద్యోగులపై వేటు

**గూగుల్ :**

టెక్ దిగ్గజం గూగుల్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసింది. క్లౌడ్ విభాగంలో డిజైన్ సంబంధిత రంగాల్లో పనిచేసే 100 మందిని ఈ వారం తొలగించినట్లు సీఎన్‌బీసీ వెల్లడించింది. వీరిలో క్వాంటిటేటివ్ యూజర్ ఎక్స్‌పీరియన్స్ రీసెర్చ్ బృందం, ప్లాట్‌ఫామ్ అండ్ సర్వీస్ ఎక్స్‌పీరియన్స్ టీం లో సభ్యులు అధికంగా ఉన్నారు.వీరు వినియోగదారుల తీరును డేటా, సర్వేలు, రీసెర్చ్ ఆధారంగా విశ్లేషించే రోల్స్‌లో పనిచేస్తున్నారు. వీరు ఇచ్చే సమాచారం ఆధారంగా గూగుల్ ప్రొడక్ట్‌లను డిజైన్ చేస్తుంది. దీంతోపాటు కొన్నిరకాల క్లౌడ్ డిజైన్ టీమ్‌లను సగానికి కుదించినట్లు తెలుస్తోంది. తాజాగా ఉద్యోగాలు కోల్పోయినవారిలో అత్యధికంగా అమెరికన్లే ఉన్నారు. ఇక మిగిలినవారిని ప్రత్యామ్నాయ పోస్టుల్లో నియమించింది. కృత్రిమ మేధలో కీలకంగా మారేందుకు గూగుల్ చేపట్టిన పున: వ్యవస్థీకరణలో భాగంగానే ఈ లేఆఫ్‌లు విధించారు. గత నెల జెమినీ, ఏఐ ఓవర్ వ్యూ విభాగాల్లో పనిచేస్తున్న 200 మందికి పైగా కాంట్రాక్ సిబ్బందిని గూగుల్ తొలగించింది. ఈ చర్యలతో ఆ సంస్థలోని చాలామంది సిబ్బందిలో ఉద్యోగ భద్రత, తక్కువ వేతనాలు వంటివాటిపై ఆందోళన చెందుతున్నారని వైర్డ్ సంస్థ కథనంలో పేర్కొంది. అయితే ఉద్యోగులు పని వాతావరణంపై మేనేజ్‌మెంట్‌ను ప్రశ్నించినందుకే ఈ చర్యలు తీసుకొన్నట్లు ప్రచారం కూడా జరిగింది. ఇక ఈ ఏడాది ప్రారంభంలో క్లౌడ్ విభాగంలో సిబ్బందిని గణనీయంగా తగ్గించింది. తమ వ్యాపారానికి కీలక విభాగాలకు దృష్టిసారించాల్సిన అవసరం ఉందని నాడు గూగుల్ పేర్కొంది. గ్లోబల్ బిజినెస్, ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైజెస్ డివిజన్‌లో కూడా తన సిబ్బందిని తగ్గించుకుంది. ఇక 2025 ప్రారంభంలో మానవ వనరుల విభాగం, హార్డ్‌వేర్, సెర్చ్, యాడ్స్, మార్కెటింగ్, ఫైనాన్స్, కామర్స్ విభాగాల ఉద్యోగులకు వాలంటరీ ఎగ్జిట్ ప్యాకేజీని ప్రకటించింది.

## మిడిల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి

గూగుల్ మేనేజ్‌మెంట్‌లోని వరుస క్రమాన్ని బాగా తగ్గిస్తోంది. మూడోవంతు మధ్యస్థాయి మేనేజర్లను తొలగించింది. చిన్న టీంలను పర్యవేక్షించేవారు ఈ జాబితాలో ఉన్నారు. నిర్ణయాలు వేగంగా తీసుకోవడం, కార్యకలాపాలను ఓ దారిలోకి తీసుకురావడానికి ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. 2024 డిసెంబర్ నాటికి లేఆఫ్‌ల తర్వాత 1,83,323 మంది ఉద్యోగులు ఈ సంస్థలో పనిచేస్తున్నారు.

అన్వేషనేత్రం

# సబ్బండ వర్గాల అభ్యున్నతికి మళ్లీ ఉద్యమాలే మార్గం

### జూన్ 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా టీఆర్ఎస్ జెండా పండుగలు

### తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) జిల్లా ఇన్‌చార్జ్ పడిగపాటి విక్రాంత్ రెడ్డి

**నల్లగొండ,అన్వేషనేత్రం ప్రతినిధి,మే 25 :**

నల్లగొండలో తెలంగాణ రక్షణ సేన విస్తృత స్థాయి సమావేశం తెలంగాణ పునర్నిర్మాణం, సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం మరోసారి ఉద్యమాలు అవసరమని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) జిల్లా ఇన్‌చార్జ్ పడిగపాటి విక్రాంత్ రెడ్డి,రాష్ట్ర నాయకుడు, జిల్లా పరిశీలకుడు కుందూరు దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ







సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పార్టీ జెండాను ప్రతి వాడకు, పార్టీ సిద్ధాంతాలను ప్రతి గడపకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు ఈ నెల 20 నుంచి జూన్ 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రక్షణ సేన జెండా పండుగలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు ఇన్‌చార్జీలు, పరిశీలకులను నియమించామని వెల్లడించారు. మండల, గ్రామ స్థాయిల వరకు ప్రతి వార్డులో పార్టీ జెండా ఎగురవేసేలా కార్యాచరణ రూపొందించామని చెప్పారు. టీఆర్ఎస్ ఆవిర్భావ సభలో ప్రకటించిన పార్టీ విధివిధానాలు, పాంచజన్య సిద్ధాంతాలను ప్రజలకు వివరించనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తైనా ఇంకా అనేక సామాజిక, రాజకీయ సమస్యలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం కోసం చురుకైన కార్యకర్తలను గుర్తించి వారికి తగిన బాధ్యతలు అప్పగించాలని సూచించారు. సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జీలు బొల్లంపల్లి సందీప్, ధీరావత్ సరిత, బాలు నాయక్, నేనావత్ శివ నాయక్, నరేష్, మాధవి, ఉమామహేశ్వరి, పరిశీలకులు డాక్టర్ లింగం, పాలె నిష, రామకోటి, భగత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

### గ్రీవెన్స్ డేలో 30 ఫిర్యాదుల స్వీకరణ..తక్షణ చర్యలకు ఆదేశాలు

### ఎస్పీ శరత్ చంద్ర పవార్




**నల్లగొండ,అన్వేషనేత్రం,మే 25 :**

నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు 30 మంది బాధితులు భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, సివిల్, క్రిమినల్ అంశాలకు సంబంధించిన సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఫిర్యాదును ఓర్పుతో విన్న ఎస్పీ, బాధితులకు చట్టపరంగా న్యాయం జరిగేలా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి, బాధితులకు వేగవంతమైన పరిష్కారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం పెరగాలంటే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకుని పారదర్శకంగా విచారణ జరపాలని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌లకు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను సానుభూతితో వినాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రతి ఫిర్యాదును చట్ట పరిధిలో సమగ్రంగా విచారించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.

# పోచంపల్లిలో నిమ్మల మాధవరెడ్డికి నివాళి

**నల్లగొండ, అన్వేషణేత్రం, మే 25 :**

గుర్రంపోడు మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు నిమ్మల మాధవరెడ్డి గారి దశదిన కార్యక్రమం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరై, మాధవరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మాధవరెడ్డి గ్రామాభివృద్ధికి చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ పలువురు నాయకులు ఆయనను స్మరించుకున్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నల్లగొండ జిల్లా, నకిరేకల్ పరిధిలో గంగాదేవమ్మ జాతర ఘనంగా నిర్వహణ .. హాజరైన చిరుమర్తి





**నల్లగొండ, అన్వేషనేత్రం, మే 25 :**

నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలంలోని అయిటిపాముల ఆవాస గ్రామమైన గంగాదేవిగూడెం, అలాగే నకిరేకల్ మండలంలోని తాటికల్ గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవంగా పూజలందుకునే గంగాదేవమ్మ జాతర భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ జాతరలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు, యాదవ సంఘాల నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై జాతరను వైభవంగా జరిపారు. సంప్రదాయ బాజాభజంత్రీల నడుమ అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి, గ్రామస్తులు మొక్కులు తీర్చుకున్నారు. జాతర ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ గంగాదేవమ్మ జాతరలు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. ప్రజలందరూ ఐక్యంగా పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. జాతర సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# ప్రజల కోసం పాలన.. గడపగడపకు సంక్షేమం


### దేవరకొండలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చేతుల మీదుగా చెక్కుల పంపిణీ

**దేవరకొండ/నల్లగొండ ప్రతినిధి, అన్వేషనేత్రం,మే 25:**

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం, వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను లబ్ధిదారులకు ఆయన స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 136 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. అలాగే సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.80 లక్షల 48 వేల 500 విలువైన చెక్కులను 200 మందికి పంపిణీ చేశారు. ఇప్పటివరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.17 కోట్లు, ఎల్‌వోసీ కింద రూ.9 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఆపదలో ఉన్న ప్రజలకు సీఎం సహాయ నిధి గొప్ప భరోసాగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. పేద కుటుంబాల అమ్మాయిల వివాహాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ పథకాల ద్వారా వివాహ ఖర్చుల భారం తగ్గుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని కుటుంబాలను అభివృద్ధి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'ఇందిరమ్మ జీవిత భీమా' పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. కుల, మత భేదాలు లేకుండా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల బీమా రక్షణ కల్పించడమే ప్రభుత్వ




లక్ష్యమన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు సోలార్ పవర్ ప్లాంట్ల కేటాయింపు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను రూ.లక్ష కోట్లకు పెంచుతున్నామని చెప్పారు. గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి పథకాల ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొర్ర రామ్ సింగ్ నాయక్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.







ఈరోజు రామ్ రెడ్డి నగర్ కమిటీ హాల్ లో సైబర్ సెక్యూరిటీ మరియు సైబర్ క్రైమ్ పై పోలీసులు వారు అవగాహన సదస్సు మరియు శాంతిభద్రతలపై సమీక్షా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎక్స్ వార్డ్ మెంబర్ చేవెళ్ల బాలయ్య బాబు మాట్లాడుతూ రామ్ రెడ్డి నగర్ లో కొందరు వ్యక్తులు దొంగచాటుగా బెల్ట్ షాపులు నడిపిస్తున్నారని అలాగే యువత గంజాయి కి అలవాటు పడుతున్నారని గంజాయి అమ్ముతున్న వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు దీనికి సీఐ ఎస్ఐ గారు ఇటువంటి విషయాలను మా దృష్టికి తీసుకురావాలని మీ పేర్లను ఏమి బయట పెట్టమని సూచించారు వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు మరియు సైబర్ నేరగాలతో జాగ్రత్తగా ఉండాలని ఎటువంటి శేజూ లు గాని చెప్పొద్దని సూచించారు ఇండ్లల్లో రెంటుకున్న వారి వివరాలు పూర్తిగా తీసుకోవాలని సూచించారు

# "మాటిచ్చాం... నిలబెట్టుకున్నాం. ప్రజల సమస్యల పరిష్కారమే మా ధ్యేయం.": నెమలి అనిల్ కుమార్





మల్లాపూర్ డివిజన్‌లోని వా.ఎ నగర్ ఫేజ్--3 మరియు ఓల్డ్ మల్లాపూర్ ప్రాంతాల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈరోజు డ్రైనేజీ పైపులు చేరాయి. త్వరలో డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభం కానుండటంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ మందుముల పరమేశ్వర్ రెడ్డి గారికి కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అలాగే పనులు జరిగేలా చొరవ చూపి, సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన నెమలి అనిల్ కుమార్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

కార్యక్రమంలో కాలనీవాసులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదములు చెప్పిన పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ గారు

ఈరోజు హైదరాబాద్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి శుభాకాంక్షలు చెప్పడం జరిగింది అనంతరం ముఖ్యమంత్రి గారితో తెలంగాణలో పద్మశాలిల సమస్యలు పట్ల ముఖ్యమంత్రి గారితో చర్చించడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ ప్రతి ఒక్క సమస్యకు పరిష్కార మార్గంలో చూపెడతామని హామీ ఇవ్వడం జరిగింది. దీనికి కృతజ్ఞతా భావంతో పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ గారు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేసారు

జై! రేవంతన్న
జై! కొండా
జై! కాంగ్రెస్

దొంతుల రాజేష్ నేత
వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్

# యర్కారం మధు హత్యకేసులో 5 గురు నిందితుల అరెస్ట్.

24 గంటల్లోనే హంతకులను గుర్తించిన పోలీసులు.
5 గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఒక కారు, ఒక బైకు, హత్య కు ఉపయోగించిన కత్తి, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం
సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ

సూర్యాపేట జిల్లా న్యూస్ మే :25 (అన్వేషనేత్రం): సూర్యాపేట మండలం యర్కారం గ్రామ మాజీ సర్పంచ్ భర్త మధు హత్య విషయంపై సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు దర్యాప్తు, నిందితుల అరెస్ట్ వివరాలు వెల్లడించిన సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ.

నిందితుల వివరాలకు వెళ్తే
ఎ–1. మిద్దె జీవన్ s/o రవీందర్ లేటు, వయసు: 27
ఎ–2 చింత సైదులు, వయసు: 45 సం,
ఎ–3. మేదరి ప్రసాద్,
ఎ–4. మిద్దె ఆనంథ్, వయసు: 24 సం,
ఎ–5 ముల్కలపల్లి భవాని (చింత సైదులు భార్య) (ప్రస్తుతము పరారీలో ఉన్నది) మరియు
ఎ–6. కక్కిరేణి భరత్ చంద్


శనివారం రోజున సూర్యాపేట రూరల్ పరిది ఏర్కారం గ్రామ శివారు రోడ్డు కల్వర్టు క్రింద దొరికిన మృతదేహం కేసులో పోలీసులు పటిష్టమైన వేగంతమైన దర్యాప్తు చేశారు ఐదుగురు నిందితులను అరెస్ట్ చేయడం జరిగినది. హత్యకు గురైన వ్యక్తి ఏర్కారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భర్త 42 సంవత్సరాల చింతలపాటి మధు గా గుర్తించాం. కాగా మధు శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో సూర్యాపేటలో కుడకుడ రోడ్డులో అద్దెకు ఉంటున్న ఇంట్లో నుండి వెళ్లి రాత్రి వరకు రాకపోవడం తో అతని భార్య మౌనిక శుక్రవారం రాత్రి సూర్యాపేట పట్టణ పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగినది. ఫిర్యాదుపై మిస్సింగ్ కేసు నమోదు చేసి వేగంగా స్పందించిన పోలీస్ డిఎస్పీ పర్యవేక్షణ, జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో మధు కోసం గాలింపు చేపట్టారు. ఎర్కారం గ్రామ శివారులో కల్వర్టు క్రింద గోనే బస్తా మూటలో మధు మృతదేహాన్ని గుర్తించారు. మిస్సింగ్ కేసును హత్యాకేసుగా మార్పు చేసి 5 ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి కేసును దర్యాప్తు చేపట్టారు. సూర్యాపేట పట్టణ కేంద్రం తాళ్ళగడ్డ లో ఏ2 సైదులు నివాసం ఉంటున్న కిరాయి ఇంటిని పోలీసులు గుర్తించడం జరిగినది. హత్య జరిగిన ఇంటి వద్ద క్లూస్ టీం, కేసు దర్యాప్తు అధికారులు అధారాలను సేకరించారు. సంఘటన జరిగిన 24 గంటలోపే హత్యకు పాల్పడిన వారిని గుర్తించడం జరిగినది. పాత కక్షల నేపథ్యంలో హత్య జరిగినట్లు నిర్ధారించాం. 2007 సంవత్సరంలో ఏర్కారం గ్రామ సర్పంచ్ మిద్దె రవీందర్ ను హత్య చేసిన కేసులో చింతపాటి మదు ప్రధాన నిందితుడు, ఈ విషయంలో ప్రతీకారం పెంచుకున్న మిద్దే రవీందర్ కొడుకు మిద్దే జీవన్ ఈ హత్యకు పథకం పన్ని ప్రత్యక్షంగా, ప్రధానంగా ఉన్నట్లు గుర్తించినాము. ఈ దిశగా కేసు దర్యాప్తు చేస్తున్న దర్యాప్తు అధికారి సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య ఆధ్వర్యంలో బృందం సూర్యాపేట రూరల్ పరిధి టేకుమట్ల గ్రామం వద్ద జాతీయ రహదారి 65 పై ఖమ్మం హైవే టి–జంక్షన్ వద్ద ఈరోజు ఉదయం 6 గంటల సమయంలో ఎ1 నిందితుడు మిద్దె జీవన్ ను, ఎ4 నిందితుడు మిద్దె ఆనంద్ లను అదుపులోకి తీసుకొని విచారణ చేయడం జరిగింది. విచారంలో భాగంగా తన తండ్రి మిద్దె రవీందర్ ను హత్య చేసిన విషయంలో ప్రతికారంగాను, మధు బతికి ఉంటే తనకు ప్రాణహని తప్పదు అని భావించి మధు ను ఎలాగైనా చంపాలి అని పథకం ప్రకారం హత్య చేశాము అని ఎ1 నిందితుడు జీవన్ తెలిపినాడు. మధును హత్య చేసే విషయంలో మధుకు స్నేహితులైన, నిందితుని దూరపు భందువులైన సూర్యాపేట రూరల్ మండలం రామన్నగూడెం కు చెందిన ఎ2 నిందితుడు చింత సైదులు, అర్వపల్లి మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన ఎ3 మేదిరి ప్రసాద్ లను జీవన్ స్నేహితులుగా చేసుకున్నాడు. వీరు ముగ్గురు కలిసి మందు దావతులు చేసుకునేవారు, మా తండ్రిని చంపిన మధును ఎలాగైనా చంపాలి అన్న విషయాన్ని సైదులు, ప్రసాదులకు జీవన్ తెలియజేసి అందుకు సహకరించాలని డబ్బు ఇస్తానని కోరాడు. అలాగే మధును చంపాలన్న విషయాన్ని జీవన్ కు తమ్ముడు వరస ఐన యార్కారం గ్రామానికి మిద్దె ఆనంద్ కు చెప్తాడు. మధు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తాడు అని కారుతో యాక్సిడెంట్ చేసి చంపాలని 2021లో ప్రయత్నించి విఫలమయ్యారు. మరొకసారి నిమ్మికల్ లో ఫంక్షన్ హల్ వద్ద హత్య చేయాలని ప్రయత్నించి విఫలమయ్యారు. మధును ఎలాగైనా చంపాలి అని పథకం ప్రకారం ఏ2 నిందితుడు సైదులుకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో తాళ్లగడ్డలో ఒక ఇల్లు అద్దెకు తీసుకొని ఇల్లు కిరాయి కడుతూ వారి ఖర్చులు కూడా జీవన్ భరిస్తున్నాడు. మధును చంపాలన్న విషయాన్ని సైదులు భార్య భవానికి తెలిపి అందుకు సహకరిస్తే మూడు లక్షలు ఇస్తానని ఒప్పించాడు. తాళ్లగడ్డ ప్రాంతానికి చెందిన కక్కిరేణి భరత్ కు మధును చంపాలన్న విషయాన్ని జీవన్ తెలియజేసి సహకరించాలని కోరాడు. తాళ్లగడ్డలో కిరాయికి తీసుకున్న ఇంట్లో సైదులు, ప్రసాద్, మధు ముగ్గురు మందు దావతులు చేసుకునేవారు. సైదులు భార్య భవాని వారికి చికెన్, మటన్ ఇతరాలు తయారు చేసి పెడుతుండేది. ఇదే క్రమంలో శుక్రవారం తేదీ 22.05.2026 మధ్యాహ్నం చేపలు, మందు తెచ్చాము దావత్ చేసుకుందామని రమ్మని సైదులు, ప్రసాద్ లు మధుకి ఫోన్ చేసి పిలవడం జరిగింది. మధ్యహన్నం రెండు గంటల సమయంలో మధు కిరాయి ఇంటి వద్దకు రాగా ఈ విషయాన్ని జీవన్ కు సైదులు ఫోన్ చేసి తెలియజేసి మందు పంపమని చెప్పాడు. జీవన్ ఏ6 నిందితుడు భరత్ ద్వారా రెండు సార్లు మందు పంపించడం జరిగింది. జీవన్ కారులో జీవన్, ఆనంద్ ఇద్దరు వచ్చి ప్రభుత్వాసుపత్రి వద్ద వేచి ఉంటారు, సుమారు 7:30 గంటల సమయంలో మధు మద్యం మత్తులో ఉన్నప్పుడు అదునైన సమయం చూసి విషయాన్ని జీవన్ కు తెలుపగా జీవన్, ఆనంద్ లు ఇద్దరు కారులో మధు ఉన్న ఇంటికి చేరుకుని ఇంటిలోకి వెళ్తారు. ఇంటిలోకి వెళ్ళగానే ప్రసాద్ మధు యొక్క కాళ్లు చేతులు పట్టుకోగా అప్పటికే సిద్ధంగా పెట్టుకున్న మటన్ కొట్టే కత్తితో సైదులు మధు పై దాడి చేస్తాడు, వెంటనే సైదులు వద్ద ఉన్న కత్తిని జీవన్ తీసుకుని మధు మెడ, మొహం, భుజంపై తీవ్రంగా దాడి చేసి హత్య చేయడం జరిగింది. హత్య చేసిన అనంతరం మృతిదేహాన్ని గోనెసంచి బస్తాలో కట్టి కారులో వేసుకొని వెళ్లి యర్కారం శివారులో కల్వర్టు కింద పడి వేయడం జరిగింది. మధు యొక్క బైకును ఆనంద్ తీసుకుని వెళ్లి బాలెంల శివారులో నయారా పెట్రోల్ బంక్ కు సమీపంలో వదిలివేయడం జరిగింది. అలాగే ప్రసాద్ బైక్ పై ప్రసాదు, సైదులు ఇద్దరు వెళ్లిపోయి హత్యకు ఉపయోగించిన కత్తిని, మధు యొక్క సెల్ ఫోను అడివేముల గ్రామ.శివారు కొద్ది దూరంలో కెనాల్ లో పడివేశారు. తదుపరి నిందితులు అక్కడి నుండి పారిపోయారు. నమ్మదగిన సమాచారంపై ఏ1, ఏ4 లను అదుపులోకి తీసుకొని వారు చెప్పిన వివరాల ఆధారంగా మరో ఏ2, ఏ3, ఏ6 ముగ్గురు నిందితులను ఈరోజు ఉదయం 10 గంటల సమయంలో ఈనాడు ఆఫీస్ వద్ద అదుపులోకి తీసుకోవడం జరిగింది వీరి నుండి ఒక బైకు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగినది. ఈ కేసులో నిందితుల నుండి ఒక కారు ఒక బైకు హత్య చేసిన కత్తి ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నాము.

నిందితుల గత నేర చరిత్ర.
ఎ1. మిద్దే జీవన్ పై సూర్యాపేట రూరల్ p/s లో 4 కేసులు.
(వడ్డే ఎల్లయ్య సంస్మరణ కొవ్వొత్తుల ర్యాలీ నందు ఇండ్లపై దాడి ఘటన)
ఎ2 – చింత సైదులు పై 2 కేసులు (సూర్యాపేట రూరల్ పరిధిలో భౌతిక దాడి కేసు, సూర్యాపేట పట్టణ పరిధిలో ఇంట్లో అక్రమ ప్రవేశం కేసు).
ఎ3 – ప్రసాద్ పై 1 కేసులు (సూర్యాపేట పట్టణ పరిధిలో ఇంట్లో అక్రమ ప్రవేశం కేసు).
ఎ4. మిద్దే ఆనంద్ పై సూర్యాపేట రూరల్ p/s లో 4 కేసులు.
(వడ్డే ఎల్లయ్య సంస్మరణ కొవ్వొత్తుల ర్యాలీ నందు ఇండ్లపై దాడి ఘటన)

కేసును అన్ని కోణాల్లో పటిష్టంగా దర్యాప్తు చేసి హంతకులకు త్వరితగతిన శిక్షలు పడేలాగా పోలీస్ శాఖ కృషి చేస్తుంది. పిడి యాక్ట్ సైతం నమోదు చేస్తాం, ఎవరైనా చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడుతూ భౌతిక దాడులకు హత్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అని ఎస్ పి హెచ్చరించారు. గతంలో జరిగిన హత్య కేసులలో నేరస్తులకు జీవిత కైతే శిక్షలు పడ్డాయని గుర్తు చేశారు. పోలీస్ శాఖ నాణ్యమైన దర్యాప్తు చేస్తూ కేసులను వేగవంతంగా సాంకేతిక కోణంలో దర్యాప్తు చేస్తుందని పక్క ఆధారాలు, సాక్షాలు నమోదు చేసి కోర్టులకు పంపిస్తున్నామని త్వరితగతిన శిక్షలు అమలు అవుతున్నాయని అన్నారు.

ఈ కేసులో బాగా పనిచేసి పర్యవేక్షణ చేసిన సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్ ను, పట్టణ సిఐ వెంకటయ్య, రూరల్ సిఐ రాజశేఖర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్సైలు ఏడుకొండలు, శివతేజ, మహేందర్ నాథ్, రూరల్ ఎస్సై బాలు నాయక్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందిని మరియు పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బందిని, టెక్నికల్ టీం ను అభినందించడం జరిగింది.

ఎస్పీ వెంట సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్న కుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐ లు ఏడుకొండలు శివతేజ, సిబ్బంది ఉన్నారు.



# చేనేత,పవర్‌లూమ్ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి.. కలెక్టర్‌కు సంఘాల వినతి

**కలెక్టరేట్ నల్లగొండ,అన్వేష్ నేత్రం, మే 25:**





పవర్‌లూమ్ కార్మికులకు జియో ట్యాగ్ ఆధారంగా ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేసి, అర్హులైన ప్రతి కార్మికుడికి పెన్షన్లు మంజూరు చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, తెలంగాణ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు. సోమవారం చేనేత కార్మిక సంఘం, తెలంగాణ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తమ సంఘాల ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా చేసిన పోరాటాల ఫలితంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 50 ఏళ్లు నిండిన చేనేత కార్మికులకు పెన్షన్ మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. ఆ జీవో ఆధారంగా చేనేత, పవర్‌లూమ్ కార్మికులకు వృద్ధాప్య పెన్షన్లు అందుతున్నాయని తెలిపారు. గతంలో సహకార సంఘాల సభ్యులకు, నిరుపేద చేనేత కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేసి పెన్షన్లు మంజూరు చేసేదని, ప్రస్తుతం గుర్తింపు కార్డులు లేకపోవడంతో 50 ఏళ్లు దాటిన అనేక మంది కార్మికులు పెన్షన్లకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో గుర్తింపు కార్డులు తప్పనిసరిగా కోరుతున్నారని పేర్కొన్నారు.

జియో ట్యాగ్ కలిగిన చేనేత, పవర్‌లూమ్ కార్మికులకు సంబంధిత నంబర్లు ఉన్నప్పటికీ గుర్తింపు కార్డులు లేవని, వాటి ఆధారంగా ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేసి పెన్షన్ అర్హత కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. సమస్యను మానవతా దృక్పథంతో పరిశీలించి జియో ట్యాగ్ ఉన్న ప్రతి కార్మికుడికి గుర్తింపు కార్డులు, పెన్షన్ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కందగట్ల గణేష్, ఉపాధ్యక్షుడు గడ్డం దశరథ, తెలంగాణ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గంజి నాగరాజు, కోశాధికారి గంజి రాజేష్, ఆలుగొండ మధు, వనం రాములు, శ్రీరంగం, వెలుగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు “ఇందిరా మహిళా శక్తి” తో కొత్త దిశ

**99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా స్లమ్ స్థాయి సమాఖ్యలు, పట్టణ సమాఖ్యల సర్వసభ సమావేశాలు ఘనంగా నిర్వహణ**



సూర్యాపేట జిల్లా న్యూస్ మే: 25 (అన్వేషనేత్రం):: మున్సిపాలిటీ పరిధిలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక -- ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా స్లమ్ స్థాయి సమాఖ్యలు మరియు పట్టణ సమాఖ్యల సర్వసభ సమావేశాలు మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో సోమవారం 24వ వార్డు లో వార్డు కౌన్సిలర్ మన్నెం అరుణ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాల్లో మహిళా సాధికారత, ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత, మెప్మా పిడి హనుమత్ రెడ్డి లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక భద్రత మరియు సాధికారత లక్ష్యంగా “ఇందిరా మహిళా శక్తి” పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మహిళా సంఘాల్లో లేని పేద, నిరుపేద మహిళలను గుర్తించి కొత్తగా పొదుపు సంఘాలు ఏర్పాటు చేయడం, వారికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పించడం, స్వయం ఉపాధి అవకాశాలు అందించడం ద్వారా వారి జీవనోపాధులను మెరుగుపరచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని వివరించారు.స్లమ్ స్థాయి సమాఖ్యలు, పట్టణ సమాఖ్యలు, స్త్రీ నిధి వడ్డీ లేని రుణాలు మరియు ఇతర ఆర్థిక సహాయ పథకాల ద్వారా మహిళలు ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డి యం సి రమేష్ నాయక్, శ్వేత, సువర్ణ,జిల్లా కోఆర్డినేటర్లు , మున్సిపల్ అధికారులు మరియు ఆర్ పి లు షభానా, యశోద , నాగరాణి,మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బెలిదే శ్రీనివాసును అత్యధిక ఓట్లతో గెలిపించాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ నివేదిత లక్షాధి**

**సూర్యాపేట జిల్లా న్యూస్ మే :25 (అన్వేషనేత్రం):**

సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా పోటి చేస్తున్న బెలిదే శ్రీనివాసును అత్యధిక ఓట్లతో గెలిపించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. ఆదివారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రం రవి మహల్ లో బెలిదే శ్రీనివాసులు మద్దతుగా ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశంలో బెలిదె శ్రీనివాసులు యొక్క ఎన్నికల మేనిఫెస్టో ను మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ఆవిష్కరించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో పేద మధ్యతరగతి , ఆర్యవైశ్యుల



కోసం , విద్యార్థులు, మహిళల కోసం అనేక పథకాలు ప్రకటించారని అన్నారు. ఈ మేనిఫెస్టో అమలు కావడానికి బెలిదె శ్రీనివాసులు కు ప్రతి ఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. స్వంత స్థలం వున్న ఆర్యవైశ్యులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బెలిదె శ్రీనివాసులు మాట్లాడుతూ ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి కట్టుబడి వున్నానని తెలిపారు. సూర్యాపేట పట్టణంలో ఆర్యవైశ్యుల కోసం కర్మకాండ భవనం నిర్మాణం, అంబులెన్స్ సౌకర్యం, పేద కుటుంబాల వివాహాలకు సహాయం, ఉచిత ఫ్రీజర్ బాక్స్, మహిళలకు



బోటిక్, కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు వంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. పేద విద్యార్థులకు విద్యా సహాయం, ప్రతిభ కనబరిచిన వారికి సన్మానం, వ్యాపారులకు రుణ సదుపాయం, మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ముందుకు వస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల బరిలో నిలిచిన మిట్టపల్లి రమేష్ స్నేహ పూర్వక పోటిలో భాగంగా బెలిదె శ్రీనివాసులు కు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పల సత్యనారాయణ, మొరిశెట్టి కోటేశ్వరరావు, మిట్టపల్లి రమేష్, ఉప్పల శ్రవణ్, రాచకొండ శ్రీనివాస్, చల్లా లక్ష్మి ప్రసాద్, బిక్కుమల్ల కృష్ణ, గుండా వెంకన్న, బొల్లం సురేష్, బోనగిరి కృష్ణ, సోమ వెంకన్న, సోమ ప్రవీణ్ కుమార్, కర్నాటి సురేందర్, ఈగ వెంకటేశ్వర్లు, పోలా రాధాకృష్ణ, కందిబండ ఉమ మహేశ్వరరావు, పెద్దసంఖ్యలో వ్యాపారులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజావాణిలో 92 దరఖాస్తులు**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**






**సూర్యాపేట జిల్లా న్యూస్ మే: 25 (అన్వేషనేత్రం):**

ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. అధికారులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 54 దరఖాస్తులు, డిఆర్డిఏ 7, డీపీఓ 5, ల్యాండ్ రికార్డ్స్ 4, డిడబ్ల్యుఓ 3, మిగిలిన 19 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 92 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్బంగా అన్నారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్డిఓ సన్యాసయ్య, హౌసింగ్ పీడీ సిద్దార్థ్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి: సీపీఐ(ఎం)

**ప్రజల నడ్డివిరుస్తున్న కేంద్రం నిర్ణయాలు**


**నల్లగొండ టౌన్,అన్వేషనేత్రం,మే 25 :**



మోడీ ప్రభుత్వం వరుసగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ ప్రజలపై భారాన్ని మోపుతోందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. పది రోజుల వ్యవధిలో మూడోసారి ఇంధన ధరలు పెంచడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. తాజా పెంపుతో పెట్రోల్‌పై లీటరుకు రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 పెరిగాయని తెలిపారు. దీంతో గత పది రోజుల్లోనే పెట్రోల్ ధర రూ.7.38, డీజిల్ ధర రూ.7.49 పెరిగిందన్నారు. ప్రస్తుతం పెట్రోల్ ధర రూ.117.19కు చేరిందని పేర్కొన్నారు. ప్రజలకు పొదుపు చేయాలని సూచించే ప్రధాని మోడీ ప్రభుత్వం మరోవైపు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం విరుద్ధమని ప్రశ్నించారు. చమురు సంస్థల ఒత్తిడితో ఇంధన ధరలను లీటరుకు రూ.15 వరకు పెంచేందుకు కేంద్రం సిద్ధమవుతోందన్న వార్తలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఎన్నికల ముందు చమురు కొరత లేదని, ధరలు పెరగవని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు వరుసగా ధరలు పెంచడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. ఒక్కసారిగా భారీగా పెంచితే వ్యతిరేకత వస్తుందనే ఉద్దేశంతో దశలవారీగా పెంచుతున్నారని ఆరోపించారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట









## చాహల్‌కు ఆర్జే మహవాష్ ఊరమాస్ వార్నింగ్!

సోషల్ మీడియాలో ఎప్పుడూ తనదైన శైలి ఫన్నీ కంటెంట్‌తో అలరించే ఆర్జే మహవాష్.. తాజాగా టీమిండియా మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ తో కలిసి చేసిన ఓ ఇన్‌స్టాగ్రామ్ రీల్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతోంది. ఆ వీడియోలో ఆర్జే మహవాష్ .. శిఖర్ ధావన్‌ను తన సొంత అన్నయ్యగా పరిచయం చేసింది. అయితే ఈ వీడియో బయటకు వచ్చిన క్షణం నుంచే నెటిజన్లు, క్రికెట్ ఫ్యాన్స్ అందరూ కలిపి స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌ను ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. ఐపీఎల్ 2026 మ్యాచ్‌ల మధ్యలో యుజ్వేంద్ర చాహల్‌కు ఈ వీడియో ద్వారా కొత్త టెన్షన్ మొదలైందంటూ ఫ్యాన్స్ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.ఆ వైరల్ వీడియో విషయానికి వస్తే .. "నాతో గొడవ పడితే చూడు.. ఇక్కడ మా అన్నయ్య ఉన్నాడు" అనే క్యాప్షన్‌తో ఆర్జే మహవాష్ ఈ రీల్‌ను పోస్ట్ చేసింది. ఆ వెంటనే బ్యాక్‌గ్రౌండ్‌లో ఓ పవర్‌ఫుల్ మ్యూజిక్‌తో శిఖర్ ధావన్ ఎంట్రీ ఇస్తాడు. ఈ వీడియో చూసిన నెటిజన్లు.. "చాహల్ భయ్యా, జాగ్రత్త! గబ్బర్‌తో నీకు ఆర్జే మహవాష్ దమ్కీ ఇస్తోంది" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. నిజానికి యుజ్వేంద్ర చాహల్, శిఖర్ ధావన్ ఇద్దరూ చాలా మంచి ఫ్రెండ్స్. వీరిద్దరూ గతంలో కలిసి ఎన్నో ఫన్నీ రీల్స్ కూడా చేశారు.

## ఐపీఎల్ ఫైనల్‌కు పీసీబీ చీఫ్ నఖ్వీ..?

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2026) ముగింపు దశకు చేరుకున్న వేళ క్రికెట్ ప్రపంచంలో ఒక ఊహించని పరిణామం చోటుచేసుకుంది. అహ్మదాబాద్ వేదికగా మే 30, 31 తేదీల్లో అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) కీలక బోర్డు సమావేశాలు జరగనున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా తొలుత దోహాలో జరగాల్సిన ఈ సమావేశాలను ఐసీసీ అహ్మదాబాద్‌కు మార్చింది. ఐసీసీ నిబంధనల ప్రకారం సభ్య దేశాల ప్రతినిధులందరికీ ఆహ్వానాలు వెళ్లాయి. ఇందులో భాగంగానే పీసీబీ ఛైర్మన్, ప్రస్తుత పాకిస్తాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహ్సిన్ నఖ్వీకి కూడా భారత్ రావాల్సిందిగా పిలుపు అందింది.ఐసీసీ సమావేశాలతో పాటు నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే ఐపీఎల్ 2026 మేగా ఫైనల్‌ను వీక్షించేందుకు కూడా నఖ్వీకి ఆహ్వానం అందినట్లు వార్తలు వస్తున్నాయి. ఇది బీసీసీఐ వ్యక్తిగతంగా పంపిన ఆహ్వానం కాకపోయినప్పటికీ, భారత్-పాక్ మధ్య ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన రాక పెద్ద చర్చనీయాంశంగా మారింది. అయితే, ఆయన భారత్ పర్యటనకు వస్తారా లేదా అనేది పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ తీసుకునే నిర్ణయంపైనే ఆధారపడి ఉందని అక్కడి మీడియా సంస్థలు పేర్కొంటున్నాయి. మొహ్సిన్ నఖ్వీ భారత్ రాకపై వార్తలు రాగానే, గతేడాది జరిగిన ఆసియా కప్ వివాదాన్ని అభిమానులు మళ్లీ తెరపైకి తెచ్చారు. ఆసియా కప్ 2025 టోర్నీ సమయంలో జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి కారణంగా భారత ఆటగాళ్లు పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయడానికి నిరాకరించారు. ఆ తర్వాత ఫైనల్ గెలిచిన భారత్ ప్రెజెంటేషన్ వేడుకల్లో పీసీబీ ఛైర్మన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని అందుకోవడానికి ఇష్టపడలేదని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది.ఆ సమయంలో తీవ్ర అసంతృప్తికి లోనైన నఖ్వీ, ట్రోఫీని, మెడల్స్‌ను తీసుకుని మైదానాన్ని వీడిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆ ప్రతిష్టాత్మక ఆసియా కప్ ట్రోఫీ పీసీబీ ఆదేశాల మేరకు దుబాయ్‌లోని ఒక లాకర్‌లో బంధించి ఉంచినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై బీసీసీఐ ఐసీసీకి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత రాలేదు.

## టీమిండియాలో భారీ మార్పులు..

2025 ఛాంపియన్స్ ట్రోఫీ ఘన విజయం తర్వాత భారత వన్డే జట్టు ప్రదర్శన గ్రాఫ్ ఒక్కసారిగా పడిపోయింది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో పరాజయం, ఆ తర్వాత పర్యటనకు వచ్చిన న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాభవం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచాయి. ఈ నేపథ్యంలో అఫ్గానిస్తాన్‌తో జరిగే వన్డే సిరీస్ భారత్‌కు అత్యంత కీలకంగా మారింది. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని, సెలెక్టర్లు ఇప్పటి నుంచే జట్టును పునర్నిర్మించే పనిలో పడ్డారు. దీనిలో భాగంగానే దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణించిన యువ ఆటగాళ్లకు ఈ సిరీస్‌లో పెద్దపీట వేయబోతున్నట్లు సమాచారం. కర్ణాటకకు చెందిన ఎడమచేతి వాటం బ్యాటర్ దేవదత్ పడిక్కల్ గత కొంతకాలంగా సెలెక్టర్ల తలుపు తడుతూనే ఉన్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో అతడు సృష్టించిన పరుగుల సునామీ చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే.కేవలం తొమ్మిది మ్యాచ్‌ల్లోనే 90కి పైగా సగటుతో 725 పరుగులు సాధించి, టోర్నీలోనే రెండో అత్యధిక రన్ స్కోరర్‌గా నిలిచాడు. ఇందులో నాలుగు భారీ సెంచరీలు ఉండటం విశేషం. ప్రస్తుతం టీమిండియా రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో పూర్తిగా ఫిట్‌గా లేకపోవడంతో, అఫ్గాన్ సిరీస్‌లో శుభ్‌మన్ గిల్‌తో కలిసి పడిక్కల్ ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.భారత జట్టులోకి మరో వికెట్ కీపర్ బ్యాటర్‌ను తీసుకోవాలని యాజమాన్యం గట్టిగా భావిస్తోంది. ఈ రేసులో అందరికంటే ముందు వరుసలో ఉన్నాడు ఇషాన్ కిషన్. దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వేట సాగించిన కిషన్, 2026 టీ20 ప్రపంచకప్ విజయంలోనూ కీలక పాత్ర పోషించాడు. మధ్య ఓవర్లలో స్పిన్నర్లపై విరుచుకుపడుతూ వేగంగా పరుగులు రాబట్టడంలో కిషన్ దిట్ట.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA



## సూర్య కరుప్పు.. రికార్డు కలెక్షన్లు

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న భారీ కంబ్యాక్ ఎట్టకేలకు నిజమైంది. గత కొంతకాలంగా సరైన కమర్షియల్ బ్లాక్‌బస్టర్ కోసం ఎదురుచూస్తున్న సూర్యకు తాజాగా వచ్చిన 'కరుప్పు' చిత్రం ఆ లోటును పూర్తిగా తీర్చేసినట్టు కనిపిస్తోంది. తెలుగులో 'వీర భద్రుడు' పేరుతో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన మొదటి వారం ముగిసేలోపే ఈ సినిమా రికార్డు స్థాయి కలెక్షన్లు సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. సాధారణంగా పెద్ద సినిమాలు మొదటి వారంలో భారీ వసూళ్లు నమోదు చేయడం కొత్త విషయం కాదు. కానీ 'కరుప్పు' సాధించిన నంబర్లు మాత్రం ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.



## పెద్ది నుంచి హెల్లల్లల్లో..సాంగ్ ప్రోమో విడుదల

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది' పై రోజురోజుకీ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ క్రీడా ప్రధాన కథా చిత్రం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలను చిత్రబృందం వేగవంతం చేసింది. రేపు భోపాల్‌లో భారీ స్థాయిలో సంగీత వేడుక జరగనున్న నేపథ్యంలో చిత్రబృందం అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చింది. సినిమాలోని ప్రత్యేక గీతం 'హెల్లల్లలో' అనే పాటకి సంబంధించిన ప్రోమో విడుదల చేశారు. ఇందులో రామ్ చరణ్, శృతి హాసన్ స్టెప్పులకి ఫ్యాన్స్‌కి మాంచి కిక్ ఇచ్చాయి. ఫుల్ సాంగ్ మార్చి 23న రానుంది. ఈ పాటకు ప్రముఖ గేయరచయిత అనంత శ్రీరామ్ సాహిత్యం అందించగా, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్ సంగీతాన్ని సమకూర్చారు. ఆయన సంగీతం అంటేనే ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆసక్తి ఉంటుంది. అందులోనూ ఇది ప్రత్యేక గీతం కావడంతో ఈ పాటపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. రేపు జరగనున్న సంగీత వేడుకలో ఈ పాటను అధికారికంగా విడుదల చేయనున్నారు. ఈ పాటలో ఇంకో కథానాయిక కూడా కనిపించనున్నట్లు సామాజిక మాధ్యమాల్లో చర్చ నడుస్తోంది. అయితే ఆమె ఎవరు అన్న విషయం మాత్రం చిత్రబృందం ఇంకా రహస్యంగానే ఉంచింది. దీంతో అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది.




## కంగనా మెడలో నల్లపూసల గొలుసు

### మరోమారు వార్తల్లో కంగనా రనౌత్

బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్ నటి, రాజకీయ నాయకురాలు కంగనా రనౌత్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. అయితే ఈసారి ఆమె సినిమా, రాజకీయ వ్యాఖ్యలు లేదా వివాదాల కారణంగా కాదు. ఒక చిన్న వీడియో క్లిప్ కారణంగా ఆమె పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చింది. గురువారం సాయంత్రం నుంచి కంగనాకు సంబంధించిన ఓ వీడియో ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతుండగా, అది అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది. వైరల్ అవుతున్న ఆ వీడియోలో కంగనా తన వ్యక్తిగత భద్రతా సిబ్బందితో కలిసి ఒక ప్రాంతం నుంచి బయటకు వస్తూ కనిపించింది. ఆమె ఎప్పటిలాగే సింపుల్‌గా, హుందాగా కనిపించినప్పటికీ అందరి దృష్టిని ఆకర్షించిన అంశం మాత్రం ఆమె మెడలో కనిపించిన నల్లపూసల గొలుసు ఇప్పుడు చర్చకు దారితీసింది. సాధారణంగా హిందూ సంప్రదాయంలో వివాహిత మహిళలు ధరించే ఈ మంగళసూత్రం కంగనా మెడలో కనిపించడంతో నెటిజన్లు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.కంగనా ఇప్పటివరకు తన పెళ్లికి సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434